# పిజి మెడికల్ సీట్లను పెంచండి: దేవిశెట్టి

**బెంగళూరు,జూలై 29ప్రభాతవార్త:** నిపుణులైన వైద్యులకు శిక్షణ కల్పించేందుకు మెడికల్ పిజి సీట్లను ఎంబిబిఎస్ సీట్ల స్థాయిలో పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అసోసియేషన్ ఆఫ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ ఆఫ్ ఇండియా(ఎహెచ్‌పిఐ) ఛైర్మన్ డాక్టర్ దేవిశెట్టి అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 45, 600 ఎంబిబిఎస్ సీట్లున్నాయని సదరు విద్యార్థులు మాస్టర్ డిగ్రీ చేసేందుకు తగిన సంఖ్యలో పిజీ సీట్లులేకపోగా కేవలం 12వేలు సీట్లకోసం పోటీపడాల్సి వస్తోందని, దాంతో వారి విలువైన కాలం పోటపరీక్షలకు తయారయ్యేందుకు వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఎంబిబిఎస్ వైద్యుడు ఏదైనా ఒక విభాగంలో ప్రత్యేక ప్రావీణ్యత సాధించాలంటే మాస్టర్ డిగ్రీ తప్పనిసరి అవుతుందని, దానికి తోడు రెండు సంవత్సరాలు వారు నిర్బంధంగా గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించాల్సి ఉందని, ఆ సమయాన్ని మాస్టర్ డిగ్రీకి ఇంటర్న్‌గా పరిగణించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తిచేశారు. ఇందుకోసం తమ సంఘం తరపున సేవ్ ది డాక్టర్ అనే ఆందోలనను ప్రారంభించామని, దానికి దేశవ్యాప్తంగా రెండు నుండి మూడు లక్షలమంది వైద్యవిద్యార్థులు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు.